# IEEE UDGAMA - 2026

Guntur Subsection Student Congress

Host: Lakireddy Bali Reddy College of Engineering (LBRCE) | Date: 08 August 2026

## 1. Introduction

Day 2 of **IEEE UDGAMA – 2026**, the annual flagship Student Congress of the IEEE Guntur Subsection in association with the IEEE Hyderabad Section, was hosted at Lakireddy Bali Reddy College of Engineering (LBRCE), Mylavaram. The congress served as an interdisciplinary platform to foster technical innovation, algorithmic thinking, and domain-specific research among engineering students across the region. The proceedings focused on the theme of **"Advanced 6G, Emerging AI Applications & Coding"**.

### Overview of Participation:

- **Total Participants:** 638
- **IEEE Members:** 47 | **Non-IEEE Members:** 591
- **Major Tracks:** Poster Presentation, Ideation Design, and Coding Challenge.

## 2. Dignitaries & Technical Sessions

The Day 2 event was inaugurated and addressed by distinguished academic leaders and IEEE executive committee members:

- **Dr. K. Appa Rao** – Principal, LBRCE
- **Shri M.G.P.L. Narayana** – Chairperson, IEEE Hyderabad Section
- **Dr. N. Usha Rani** – Chairperson, IEEE Guntur Subsection
- **Dr. Bappadittya Roy** – Resource Speaker (Topic: 1G to 6G Communications)
- **Er. Sreenivas Jasti & Prof. Y. Padma Sai** – Sessions on Career Guidance & Engineering Empowerment

## 3. Competitions & Official Winners

### Track A: Poster Presentation Competition

Theme: *6G Technologies for Next-Generation Engineering*

| Prize | Registration ID | Student Name(s) | Institution |
|---|---|---|---|
| **1st Prize** | TKT-BD65DB9F | D Tarun Sai, D Chaitanya Samba Siva Murthi, N Bala Akhil | Vignan's University |
| **2nd Prize** | TKT-80DDCD30 | S Sai Nikhitha, B Sowmya Sri Lohitha | LBRCE |
| **3rd Prize** | TKT-1AA03CA6 | G Latha Devi, E Tapaswi | PSCMRCET |

### Track B: Ideation / Design Competition

Theme: *Design Future 6G Solutions*

| Prize | Registration ID | Student Name(s) | Institution |
|---|---|---|---|
| **1st Prize** | TKT-AD4C4355 | Pilla Mohankishore, Jagan Chaitanya Somu | LBRCE |
| **2nd Prize** | TKT-60C684CE | Silpa Thota | Gudlavalleru Engineering College (GEC) |
| **3rd Prize** | TKT-C17A8DBB | Motamarri Yasodhar, Jupudi Mahesh Babu, Korukonda Haricharan | PVPSIT |

### Track C: Coding Competition

Structure: Round 1 (Prompt Engineering) and Round 2 (Algorithmic Coding Challenge)

| Prize | Student Name | Category |
|---|---|---|
| **1st Prize** | Safura | Multi-Stage Coding & Prompt Engineering |
| **2nd Prize** | Lokesh Naidu | Multi-Stage Coding & Prompt Engineering |

## 4. Media Coverage

Leading regional daily newspapers reported on the valedictory ceremonies and technical proceedings of IEEE UDGAMA – 2026 held at LBRCE.

# సాంకేతికతపై అవగాహన పెంపే లక్ష్యం

- ఏఐ నుంచి 6జీ వరకు.. ఇంజనీరింగ్ విద్యార్థులకు సరికొత్త దిశ
- వైభవంగా ముగిసిన ఐఈఈఈ 'ఉద్గమం-2026'
- సాంకేతిక ప్రదర్శనలు, ప్యానెల్ చర్చలతో ఆకట్టుకున్న మహాసభ
- ప్రతిభ చూపిన విజేతలకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలు

మైలవరం, ఆగస్టు 08 (ఈరోజు పత్రిక ప్రతినిధి) : ఇంజనీరింగ్ విద్యార్థులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానం చేయడం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించడం, భవిష్యత్ సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేలా వారిని తీర్చిదిద్దడమే 'ఉద్గమం-2026' ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. సాంకేతిక విజ్ఞాన రంగంలో నూతన ఆవిష్కరణలకు, విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి వేదికగా నిలిచిన ప్రతిష్ఠాత్మక 'ఐఈఈఈ ఉద్గమం-2026' విద్యార్థుల మహాసభ శనివారం ఘనంగా ముగిసింది. 'ఇంజనీర్ల సాధికారతే ప్రధాన ఆశయంగా ఐఈఈఈ హైదరాబాద్ సెక్షన్ స్టూడెంట్ యాక్టివిటీస్ కమిటీ (ఎస్ఏసీ) ఆధ్వర్యంలో ఐఈఈఈ గుంటూరు సబ్ సెక్షన్ నిర్వహించిన ఈ రెండురోజుల సదస్సు చలపతి యూనివర్సిటీ, లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఎల్బీఆర్సీఈ) వేదికలుగా సాగింది. చలపతి యూనివర్సిటీలో శుక్రవారం ప్రారంభమైన తొలిరోజు కార్యక్రమంలో సాంకేతిక రంగంలో ఐఈఈఈ ప్రాధాన్యతను వివరించడంతో పాటు 'నరూట్ విభాగాల్లో కృత్రిమ మేధ ధోరణులు' అంశంపై ఐఈఈఈ హైదరాబాద్ సెక్షన్ కార్యదర్శి ఎన్. వెంకటేష్ కీలకోపన్యాసం చేశారు. 'వైద్య రంగంలో కృత్రిమ మేధ విప్లవాత్మక మార్పులు' అంశంపై నిపుణులు ప్రసంగించారు. పారిశ్రామిక నిపుణులు, ఆచార్యులతో నిర్వహించిన ప్యానెల్ చర్చలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిపై విలువైన సూచనలు అందించారు. తొలిరోజు సాంకేతిక ప్రదర్శనలు, పోస్టర్ ప్రజెంటేషన్లు, ఐడియథాన్ పోటీలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చలపతి యూనివర్సిటీలో మొత్తం 676 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 66 మంది ఐఈఈఈ సభ్యులు, 610 మంది ఇతర విద్యార్థులు ఉన్నారు. వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అలాగే ప్రాంతీయ నాయకత్వ సమన్వయానికి నిర్వహించిన 'అమరావతి సమన్వయ--2026' సదస్సు, సాయంత్రం ప్రదర్శించిన శ్రీకృష్ణుని నృత్య రూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఎల్బీఆర్సీఈలో రెండో రోజు కార్యక్రమాలు : రెండో రోజు మైలవరం ఎల్బీఆర్సీఈ ప్రాంగణంలో కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. డాక్టర్ అరుణ్‌మొఝ తొలిరోజు కార్యక్రమాల ముఖ్యాంశాలను సమీక్షించారు. ఈఆర్ శ్రీనివాస్ జాస్తి 'ఇంజనీర్ల సాధికారత' అంశంపై స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. వీఐటీ-ఏపీ యూనివర్సిటీకి చెందిన డా. ఐప్పాదిత్య రాయ్ '1జీ నుంచి 6జీ వరకు ఆధునిక సాంకేతిక ప్రయాణం' అంశంపై ప్రసంగిస్తూ కమ్యూనికేషన్ రంగంలో చోటుచేసుకోనున్న సాంకేతిక మార్పులను వివరించారు. అనంతరం ప్రొఫెసర్ వై. వద్యాసాయి ఐఈఈఈ సభ్యత్వంపై అవగాహన కల్పించారు. ఐఈఈఈ హైదరాబాద్ సెక్షన్ వైస్ చైర్ ఈఆర్ బాలా ప్రసాద్ పెద్దిగారి 'ఇంజనీర్లకు ఏఐ: అవకాశాలు, సవాళ్లు--భవిష్యత్ దిశ' అంశంపై ప్రసంగించారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో జరిగిన ప్యానెల్ చర్చలో ప్రొఫెసర్ వై. వద్యాసాయి, ఈఆర్. శ్రీనివాస్ జాస్తి, డా. స్వర్ణశ్రీ, డా. పి. భగత్ పాల్గొన్నారు. ఉన్నత విద్య, ఉద్యోగాలు, పరిశ్రమలపై కృత్రిమ మేధ ప్రభావాన్ని చర్చిస్తూ విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఎల్బీఆర్సీఈలో నిర్వహించిన కోడింగ్, డిజైన్, పోస్టర్ పోటీల్లో మొత్తం 638 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 47 మంది ఐఈఈఈ సభ్యులు, 591 మంది ఇతర విద్యార్థులు ఉన్నారు. ప్రతిభ కనబరిచిన విజేతలకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ మహాసభకు ఐఈఈఈ హైదరాబాద్ సెక్షన్ చైర్ ఎం.జీ.పి.ఎల్. నారాయణ, ఎఫ్ట్రానిక్స్ సీఈఓ డి. రామకృష్ణ, ఐఈఈఈ గుంటూరు సబ్ సెక్షన్ చైర్ డా. ఎస్ ఉషారాణి, వైస్ చైర్ డా. స్వర్ణశ్రీ, ట్రెజరర్ డా. ఎన్. అరుణ్‌మొఝ, సెక్రటరీ సర్ కె. సుధాకర్, విద్యార్థి నెట్‌వర్క్ సభ్యులు, వివిధ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చలపతి యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డా. కె. నాగ శ్రీనివాసరావు, ఎల్బీఆర్సీఈ ప్రిన్సిపాల్ డా. కె. అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించిన ఐఈఈఈ హైదరాబాద్ సెక్షన్, గుంటూరు సబ్ సెక్షన్ ప్రతినిధులను అభినందించారు.



## 5. Event Photo Gallery











